మినీ కథ

# (మా)నవతా నువ్వెక్కడ?!

ఒ. వి. లక్ష్మి

ఐరన్ అండ్ స్టీల్, రైస్‌మిల్స్ ఎట్సెట్రా ....బిజినెస్సులు శ్రీ రామిరెడ్డిగారి వ్యాపకాలు. ఆయన గురించిన వివరాలు : మగపిల్లలు = 4; వేదవతి (మిసెస్ రెడ్డి) పేచీ కొద్దీ ఓ ఆడపిల్ల, వెరసి 5 గురు సంతానం. రెడ్డిగారింట నౌకర్లు బోల్డు మంది. ఆ అంతమందికీ నడ్డి విరిగేలా వంగి (నిష్కారణంగా దణ్ణం పెట్టడం తెలుసు) పూజ్యభావంతో+భయంతోటి ఆ నమస్కారా లెట్టడం, ముఖ్యంగా రెండోభావం తోటే అనుకోండి!

నౌకర్ల లిస్ట్‌లో వున్న రాముడు-మంచి బాలుడే—కాకపోతే అతనికి మోడరన్ అశోకుడి అభిమాను డవడంచేత ఆ సెంటిమెంటుకొద్దీ చెట్లు, చేమలూ అంటే చెప్పరాని ప్రేమ. అతను నాటిన చెట్టేమో గానీ అతని భార్య కాసిన కాపు నారులోనే నశించింది-"సివ్వాసెలం ఎల్లి" హడావుడి పడ్డాడు ఓసారి. ఓ నలుసు పుట్టాడు-వాడిపేరు "సివ్వాద్రి".

నాలుగు వేళ్ళూ నోటికి చేరడానికి రాము దంపతులు కాళ్ళు, చేతులు, డొక్కలు, నడుములు వగైరా అవయవాలు విరిగేలా పని చేస్తుంటే మరోపక్క కొంపలంటుకుపోతున్నట్టు "అప్పన్న" ఎదిగిపోయి బళ్ళో జీడీలు, చేగోడీలూ కొండానికి చిల్లరగురించి గొడవ చేస్తున్నాడు-"సివ్వాద్రి అప్పన్న".

'అప్పి'గాడికి స్నేహితులంటూ ఎవరూ లేరు బళ్ళో-కారణం వాడు పనిమనిషి పైడితల్లి కొడుకు కావడమే. పైగా అతనికున్న ప్రమాదకరమైన కోరిక జీళ్ళు, పప్పుచెక్కలు-అవి కొనాలంటే 20 పైసలకు మించిన ధనం!-అదీ అప్పుడప్పుడంటే ఎలా? ఎప్పుడేనా ఓసారే దుర్లభం-అని వాడింకా అనుకోడంలా—

ప్రస్తుతం అతని ధ్యేయం-ఐస్‌క్రీములు, అద్దాల బీరువాలో లడు, స్టీలు వుంగరం, ఇత్యాదులు. "హవ్వ....సిన్నంత్రం పెద్దంత్రం లే...."—కసరడాలు అయ్యేయి.

శ్రీ రామిరెడ్డిగారి ముద్దుల మూట శశి పుట్టినరోజు సంగతి ఆకాశవాసులకీ తెలిసింది. ఊను దద్దరిల్లింది. కార్లు, పట్నం మోటార్లు, లావుపాటి మనుషులు....

**నయం ! నయం !**

మనకన్న
గాజుముక్కా
నీటి చుక్కా
నయం
తమ గుండెల్ని చీల్చిపోయే
కాంతిని సైతం
ఆరు నొక్క ముక్కలు
చేసి వదులుతాయి !

లింగబాబు. జి.

# లోచనం

ఎక్కడో
జీవితాన్ని పారేసుకున్నాను
అక్కడే అనుకుంటాను
చిరునవ్వుల్నీ
చిన్నచిన్న ఆనందాల్నీ
అమ్మ చనుబాల తీపినీ
ఆ ఒడిలో చల్లదనాన్నీ కూడా
పారేసుకున్నట్టున్నా
అందుకే
జీవితం
ఇరుగ్గా
ఇబ్బందిగా
ఇనపడెక్కల మధ్య
బిగుసుకుంటున్నట్టుగా
అడుగులు
బరువుగా
భారంగా
ఎక్కడైనా
మనిషి విలువలు మిగిలి
వున్నాయేమోనని
మమత నిండిన గుండెలు
కలుస్తాయేమోనని
వెతుక్కుంటూ....

భైరవయ్య

వారందరికీ ఐస్క్రీములూ, మందులు, మాకులూ, చల్లని పానీయాలూ, ("టెన్డ్" బాపతు) లస్సీరా, కొవ్వొత్తులు పూడుట ........దమన్‌లాల్ చమన్‌భాయ్ నవ్వు........సొట్టబ్బాయి కెమెరా .... చమ్కీ.. చమ్కీవ....ఉడగ....ధగ ధగ ధగ ధగ్గా వెలుగు....

ఉన్నట్టుండి—

అందమైన పెద్దసైజు కేకు ప్లేటుతో సహా ప్లయింగ్ సాసరయి వరండా మెట్ల కివతల విసరబడింది....సకారణంగానే.... (పీటర్ స్కాచ్+వజీర్ బీర్ సుసంఘటిత శక్తిచే)

సంబరంలో మూల నక్కిన 'సివ్వాద్రి అప్పి'గాడి కంటపడింది-జీవితానికో తియ్యటి మెత్తటి కోరిక పరిగెత్తించింది వాణ్ణి.

కేకుకు అంటిన పింగాణి పెంకుముక్క పరి—నోట్లో వేసుకో——భౌ...భౌ....భౌ.... సింహంలాంటి కుక్క...."కేచ్ ది రోగ్.... ఏదో పట్టూపోతున్నాడు. కాచ్ హిమ్!!" కొందరి పరుగు.

తరిమింది-తరిమింది దివినుండి గేటు వరకు....చిందింది అరికాలి రక్తం.

ఒక్క పేద్ద గెంతు—అవతలికి.

అవతల్నుంచి సర్రుమని సడన్ టర్న్...

కారు బోయ్‌మంది, అప్పిగాడు "అమ్మా" అన్నాడు—

"కిడ్నాప్ డేంజరెస్-పూర్ ఫెలో....ప్చ్ ....క్యూట్ లిటిల్ స్టుపిడ్.... అరెవెధవ డర్టీ... ఆ తోటమాలి ఇడియెట్ ఎక్కడ చచ్చాడు-ఇలా పిల్లాణ్ణి అడ్డంగా వదిలేక పోతే ...ముందు- సీ వాట్ ...వ్వా...ఫ్...హి ఇస్ డెడ్ ....!!

అనువుగానిచోట, అధికుల ముందు వెర్రి చావు....రోదన... బాండ్ మేళం - మెరుపు వెలుగు....బర్త్ డే కేక్....ఛీర్స్....

"వోలమ్మో సచ్చిపోనాడమ్మో!!.... తానేటి సేద్దునోరి బాబో" ●